# Visit of Vice President to the UAE to convey condolences on passing away of HH Sheikh Khalifa bin Zayed Al Nahyan

May 14, 2022

# గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరణంపై సంతాపాన్ని తెలియజేడానికి ఉప రాష్ట్రపతి యూఏఈ పర్యటన

మే 14, 2022

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు మరియు అబుధాబి దేశాధినేత గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ విషాద మరణంపై భారత ప్రభుత్వం తరఫున యూఏఈ నాయకత్వానికి సంతాపాన్ని తెలియజేయడానికి, 2022 మే 15న ఉప రాష్ట్రపతి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు యూఏఈలో పర్యటించనున్నారు.

యూఏఈ మాజీ అధ్యక్షుడు మరియు అబుధాబి దేశాధినేత అయిన గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ 2022 మే 13న తుదిశ్వాస విడిచారు. గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ మరణంపై రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ మరియు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ సంతాపాన్ని వ్యక్తం చేశారు. భారత్ తరఫున సంతాపాన్ని తెలియజేయడానికి విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ 2022 మే 14న న్యూఢిల్లీలోని యూఏఈ రాయబార కార్యాలయాన్ని సందర్శించారు. నేడు, అంటే 2022 మే 14న జాతీయ సంతాప దినాన్ని కూడా భారత్ పాటిస్తోంది.

గౌరవనీయ షేక్ ఖలీఫా బిన్ జాయెద్ అల్ నహ్యాన్ నాయకత్వంలో, ఉభయ దేశాల ప్రజల పరస్పర ప్రయోజనాల కోసం భారత్-యూఏఈ సంబంధాలు బాగా వృద్ధి చెందాయి. యూఏఈలో భారీ సంఖ్యలో ఉన్న భారతీయ పౌరుల పట్ల ఆయన అసాధారణమైన శ్రద్ధ తీసుకున్నారు, అందుకే భారతీయులకు ఆయనంటే ఎనలేని గౌరవం.

ఇరు దేశాలు సరికొత్త ఇంకా వైవిధ్యమైన రంగాల్లో తమ చరిత్రాత్మక మరియు సమగ్ర వ్యూహాత్మక సంబంధాలను ముందుకు తీసుకెళ్లడాన్ని కొనసాగించనున్నాయి.

**న్యూఢిల్లీ**

**మే 14, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.